క్లుప్తంగా

విద్యార్థికి అభినందన



మక్తల్: గుడిగండ్ల గ్రామానికి చెందిన మానసకు పదో తరగతిలో 9.7 సాధించడంతో సోమవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అభినందించారు. నిరుపేద కుటుంబం కావడంతో ఉన్నత చదువులకు తన వంతుగా సహకారం అందిస్తానని భరోసానిచ్చారు.

మంత్రోనిపల్లి చెరువు పరిశీలన



ధన్వాడ: మండలంలోని మంత్రోనిపల్లి గ్రామ చెరువును సోమవారం ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న జల వనరుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా చెరువును పరిశీలించినట్లు ఏఈ కార్తీక్, రాహుల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు వెంకటస్వామి, బాల్‌రాజు తదితరులు ఉన్నారు

బీజేపీ బలోపేతానికి కృషి



మరికల్: బీజేవైఎం రాష్ట్ర మీడియా ఇన్‌చార్జ్‌గా నియమితులైన అప్పంపల్లికి చెందిన విజయ్‌కుమార్‌రెడ్డిని సోమవారం మరికల్ మండల బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. బీజేవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శితో పాటు మీడియా ఇన్‌చార్జ్ బాధ్యతలు చేపట్టిన విజయ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ పటిష్టతకు తన వంతు సేవలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీరామ్, మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, మహేష్‌శెట్టి, అశోక్, భీములుగౌడ్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

మక్తల్: భూత్పూర్ గ్రామానికి చెందిన నర్సిములుకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 28, 000 చెక్కు మంజూరు కాగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సోమవారం అందజేశారు. నాయకులు చెన్నయ్యగౌడ్, రాంలింగం, శివారెడ్డి, నేతాజీరెడ్డి తదితరులు ఉన్నారు.

ఆకట్టుకున్న కళాజాతా



ఊట్కూర్: పగిడిమర్రిలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా ఆకట్టుకొంది. ఆట, మాట, పాటల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. 18ఏళ్లు నిండిన యువతి, యువకులు ఓటు హక్కు కలిగి ఉండాలని తెలిపారు. అంటరానితనం, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ తదితర సామాజిక అంశాలపై పాటలు పాడారు. సర్పంచ్ సులోచనమ్మ, ఎంపీటీసీ జాఫర్, కార్యదర్శి నాగిరెడ్డి, గోపాల్‌రెడ్డి కళాకారులు కిరణ్, రవిశంకర్, లక్ష్మి, నర్సింహా పాల్గొన్నారు.

కోటకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి

నారాయణపేట టౌన్: మండల సాధన సమితి ఆధ్వర్యంలో కోటకొండను మండలంగా ప్రకటించాలని చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం 27వ రోజుకు చేరుకుంది. ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి.రాము, బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ప్రాంతం అభివృద్ధి కావాలంటే అన్ని రకాలుగా సర్వతోముఖాభివృద్ధి, విద్య, వైద్యం, రైతు సమస్య పరిష్కారం కావాలంటే మండల సాధనే ఏకైక లక్ష్యంగా ఈప్రాంత ప్రజానీకం కోరుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ఒప్పించి మండలం ప్రకటించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి, మండల సాధన సమితి నాయకులు యాదగిరి, చెన్నప్ప, యాదవ్, ప్రవీణ్, బాలకష్ణ, రామకృష్ణ, నర్సింహులు, సౌజన్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సోనామసూరి క్వింటా రూ.2,211

నారాయణపేట: స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో సోమవారం వడ్లు సోనామసూరి క్వింటా ధర గరిష్టంగా రూ.2,211, కనిష్టంగా రూ.1,421 పలికింది. వడ్లు హంస గరిష్టంగా రూ.1,669, కనిష్టంగా రూ.1,639, తెల్లకుసుమలు గరిష్టంగా రూ.3,788, కనిష్టంగా రూ.3,425, పెసలు రూ.4001 పలికింది.



మాగనూర్‌లో..



ఊట్కూరులో..



నర్వలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నర్వ: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పర్యావరణ హిత జీవనశైలిపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం చంద్రశేఖర్, సీసీలు అంజన్న, మహదేవప్ప, ఎంఎస్‌ఏ అమృత తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని మాగనూర్ సర్పంచ్ రాజు, నేరడగం పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠాధిపతి సిద్ధలింగమహాస్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, సీసీలు గంగాధర్, కుర్మన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అన్నారు. ఊట్కూరులో సోమవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఐకేపీ ఆధ్వర్యలో ర్యాలీ నిర్వహించారు. జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, తహసీల్దార్ తిరుపతయ్య, ఎంపీడీఓ కాలప్ప, ఏపీఓ నిర్మల, సర్పంచ్‌లు సూర్యప్రకాష్‌రెడ్డి, యశోదమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళా సమాఖ్య సభ్యులు



మద్దూరులో పాతబస్టాండ్ చౌరస్తాలో..

కలిసికట్టుగా ప్లాస్టిక్‌ను నివారిద్దాం..

మరికల్: పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మరికల్‌లో సోమవారం ప్లాస్టిక్ నివారణపై ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై ర్యాలీగా వచ్చిన మహిళా సమాఖ్య సభ్యులు ఇందిరాగాంధీ చౌరస్తాలో ప్లాస్టిక్ నివారించి పర్యావరణం కాపాడుతామని, అలాగే బట్ట, నార, కాగితపు సంచులను వాడుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఏపీఎం చెన్నప్ప, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు అరుణ, సభ్యులు లక్ష్మీదేవి, స్వాతి, జ్యోతి పాల్గొన్నారు.

మద్దూరు: పర్యావరణాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీఓ విజయలక్ష్మి, సర్పంచ్ అరుణ అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం పాతబస్టాండ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. చౌరస్తాలో మానవ హారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. సమాఖ్య అధ్యక్షురాలు అనిత, కోశాధికారి మమత, ఏపీఎం నారాయణ, సీసీలు గోపాల్, సత్యనారాయణ, సునీందర్, అంజిలప్ప, నర్సిములు, మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: ముశ్రీఫా జెడ్పీ ఉన్నత పాఠశాలలో 'పర్యావరణ పరిరక్షణలో..మన బాధ్యత' అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌తో పర్యావరణానికి ముప్పు

- అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



మొక్కలు నాటుతున్న అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట: ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఏక్లాస్‌పూర్ ఎకో పార్కులో ఆయన మొక్కను నాటారు. అనంతరం మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏడాది 400 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ ప్లాస్టిక్ ఉత్పత్తి అవుతుందన్నారు. అందులో సగం ఒక్కసారి మాత్రమే ఉపయోగించడానికి వీలుగా రూపొందించబడిందని, 10శాతం కంటే తక్కువ రీసైకిల్ చేయబడుతుందన్నారు. 19–23 మిలియన్ టన్నుల దాకా ప్లాస్టిక్ సరస్సులు, నదులు, సముద్రాల్లో పేరుకుపోతుందన్నారు. మైక్రోప్లాస్టిక్‌లు ఆహారం, నీరు, గాలిలోకి చేరుతున్నాయన్నారు. అందువల్ల ప్రతిఒక్కరూ ప్లాస్టిక్ వాడకం బహిష్కరించాలని చెప్పారు. మొక్కలు నాటడంతో వర్షపాతం అధికంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి వీణావాణి, నారాయణరావు పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- అధికారులకు సూచించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ప్రజలు ప్రజావాణికి వచ్చే పరిస్థితులు కల్పించొద్దు
- స్థానికంగానే పరిష్కరించాలని ఆదేశం



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట: ప్రజావాణిలో ప్రజలు ప్రస్తావించే సమస్యలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో స్వయంగా కలెక్టర్ ఫిర్యాదుదారులతో వినతులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా భూమికి సంబంధించిన సమస్యలు ఎక్కువగా రావడంతో సంబంధిత అధికారులకు పంపించి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరిస్తే కలెక్టరేట్‌కు రావాల్సిన పరిస్థితి ప్రజలకు ఉండదని అధికారులకు సూచించారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న డీఎస్పీ సత్యనారాయణ

పిటిషన్లు పెండింగ్‌లో ఉంచొద్దు..

పిటిషన్లు పెండింగ్‌లో లేకుండా చూడాలని జిల్లాలోని పోలీసు అధికారులు, ఎస్‌హెచ్‌ఓలకు డీఎస్పీ సత్యనారాయణ సూచించారు. ప్రజావాణిలో భాగంగా ఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు డీఎస్పీ కార్యాలయంలో ఆయన జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలు తెలుసుకొని వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులు పెండింగ్‌లో ఉంటే వాటికి సంబంధించిన కారణాలను ఫిర్యాదుదారులకు ఫోన్ చేసి తెలపాలన్నారు. భూములకు సంబంధించిన ఎలాంటి సమస్యలు ఉన్నా.. కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని పిటిషనర్లకు సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100, 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం



దమ్‌గాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూరు: దేశంలో రైతులకు, ప్రజలకు నిరంతర విద్యుత్‌ను అందిస్తున్న ఏకైన రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ వస్తే కరెంట్ ఉండదని అప్పటి ఆంధ్రాపాలకులు అంటే కేసీఆర్ దార్శనికతో రాష్ట్రంలో సమస్యలేకుండా చేశాడని గుర్తుచేశారు. ప్రతి మూడు గ్రామాలకు ఒకటి చొప్పునా 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, వీటిని అనుసంధానిస్తూ 132/33 కేవీ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దన్నారు. మండలంలోని దమ్‌గాన్‌పూర్‌లో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను స్థానిక సర్పంచ్ రేఖతో కలిసి సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా పంచాయతీ భవనం, స్మశాన వాటికలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో డీఈటీ కన్‌స్ట్రక్షన్ శ్రీనివాస్, ఏడీఈ జితేంద్రదాస్, ఏడీఓ సుధారాణి, ఏఈలు మహేష్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఎంపీటీసీ రాజు, ఏఎంసీ చైర్మన్ వీరారెడ్డి, సర్పంచ్ వీరారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

మక్తల్: ఓ మహిళ అదృశ్యమైన సోమవారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. కాచ్‌వార్‌కు చెందిన బొడ్రాయి అంజిలమ్మ (38) గతనెల 27న పుట్టింటికి వెళ్లి అక్కడి నుంచి ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయింది. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె భర్త గున్నెప్పగౌడ్ సోమవారం మక్తల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసినవారు 9014083863కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

మట్టి తరలింపు నిలిపివేయాలి

నర్వ: మండలంలోని పాథర్చేడ్ ఊరచెరువు మట్టి తరలింపును వెంటనే నిలిపివేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్యసాగర్ డిమాండ్ చేశారు. ఇష్టానుసారంగా ఇటుకబట్టీలకు మట్టిని తరలిస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వెంటనే సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తరలింపు ఆపకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



ఊట్కూరులో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కలిపిస్తున్న అధ్యాపకులు

ఊట్కూరు: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం అడ్మిషన్‌లు ప్రారంభం అయినట్లు ప్రిన్సిపాల్ అంబాడీ తెలిపారు. కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు విద్యార్థులకు అందిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామంలో అధ్యాపకులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. సత్యనారాయణ, బసవయ్య, మంజునాథ్, కల్పన తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'బడిబాట'



ఊట్కూర్‌లో ప్రచారం చేస్తున్న ఉపాధ్యాయులు

ఊట్కూర్: జీపీఎస్ ఆధ్వర్యంలో ఊట్కూర్‌లో సోమవారం బడిబాట కొనసాగించారు. వెంకటేశ్వర నగర్ ప్రాంతంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సునంద, ఉపాధ్యాయులు గోపాల్, భ్రమరాంబ, శిరీష పాల్గొన్నారు.

మాగనూర్: కాంప్లెక్స్ హెచ్‌ఎం వెంకటయ్య వర్కూర్ బడి బయటి పిల్లల సర్వేలో సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 16 మంది చిన్నారులను గుర్తించిన్నట్లు వివరించారు. చిన్నారులను పాఠశాలకు పంపించాలన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రోజా, సీఆర్పీ ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మరికల్: మండలంలోని కన్మనూర్, చిత్తనూర్ గ్రామాల్లో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం బాల్‌రెడ్డి, సీఆర్పీ శివకుమార్ మాట్లాడుతూ రెండు గ్రామాల్లో 20 మంది బడి బయట పిల్లలను గుర్తించడంతో పాటు వారిని ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించామని తెలిపారు. ఈ నెల 11 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహిస్తామని తల్లిదండ్రులు సహరించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, లత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కోస్గి: ముశ్రీఫా, కోస్గి జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రూపులుగా ఏర్పడి సోమవారం ఉపాధ్యాయ బృందం 'బడిబాట' కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు శివరాములు, రవి ప్రకాష్, రాజేందర్ రావు, రామంజనేయులు, బాలకృష్ణ, మల్లేశం పాల్గొన్నారు.

వర్కటం జన్మదిన వేడుకలు



మక్తల్: వీజేఆర్ అధినేత వర్కటం జగన్నాథ్‌రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో వర్కటం దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా గార్లపల్లికి చెందిన ఇద్దరికి రూ.5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో అంజనారెడ్డి, వెంకటప్ప, మాజీ సర్పంచు బ్రహ్మయ్య, సత్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాచ్‌వార్‌లో

పనుల పరిశీలన

మక్తల్: కాచ్‌వార్ సోమవారం డ్రెయినేజీ పనులను ఎంపీడీఓ శ్రీధర్ పరిశీలించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకునే చెరువు వద్ద చేస్తున్న ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, కార్యదర్శి భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఊట్కూర్: మండలంలోని ఊట్కూర్, పులిమామిడి చెరువులను సోమవారం ఎంపీడీఓ కాళప్ప పరిశీలించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ఈ నెల 8న చెరువుల వద్ద చేపట్టే కార్యక్రమాల గురించి అధికారులతో చర్చించారు. కార్యదర్శి సుమలత, ఈసీ చంద్రకంటి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ నర్సింహారెడ్డి, పోలప్ప తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వకుండా ఇంటి కూల్చివేత తగదు



బీసీ కాలనీలో ఇంటిని కూల్చివేసిన రెవెన్యూ అధికారులు

కృష్ణా: మండల కేంద్రంలోని బీసీ కాలనీలో 30 ఏళ్ల క్రితం తనకు ఇచ్చిన ప్లాట్‌లో నిరుపేద లింగప్ప నిర్మించుకున్న ఇంటిని సోమవారం రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడం సమంజసం కాదని రాధ, అఖిల పక్షాల నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితమే పట్టదారులకు ప్లాట్లను పంపిణీ చేశారని, కొందరు ఇళ్లు నిర్మించుకోలేదని అన్నారు. దాంతో ఆ ప్రాంతం నిరుపయోగంగా మారిందని తహసీల్దార్ ఆదేశాల మేరకు ప్లాట్ల స్థలాన్ని శుభ్రం చేయడం బాగుంది కానీ ఇంటిని కూలగొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇంటిని కూలగొట్టాలంటే ముందుగా ఆ యజమానికి సమాచారం ఇవ్వాలి, నోటీసులు ఇవ్వాలని ఇవేవి లేకుండా చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. అధికారులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. తహసీల్దార్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. తహసీల్దార్ వైపీ రమేష్‌ను వివరణ కోరగా కలెక్టర్ ఆదేశాల మేరకు బీసీ కాలనీలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నామని అన్నారు. కానీ ఇంటిని కూలగొట్టే విషయంపై తనకు తెలియదని, సమాచారం ఆర్‌ఐ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. కాగా తహసీల్దార్ ఇంటిని కూల్చివేయించాడని, తమకు సమాచారం ఇవ్వలేదనిఇంటియజమాని పేర్కొన్నారు. సర్పంచ్ రాధ అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

ధాన్యం రవాణా చార్జీలు రైతులకు చెల్లించాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

దామరగిద్ద: రైతులు మిల్లులకు తరలించిన ధాన్యానికి సంబంధించిన రవాణా చార్జీలను రైతులకే చెల్లించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో సదుపాయాలు లేకపోవడంతో రైతులే అద్దె వాహనాల్లో ధాన్యాన్ని మిల్లుల్లోని వేబ్రిడ్జిలో తూకాలు చేయించి విక్రయిస్తున్నారని తెలిపారు. రవాణా చార్జీలను ప్రభుత్వం రైతులకు అందించాలని కోరారు. మిల్లర్లు తేమ పేరుతో క్వింటాల్‌కు రెండు కిలోలు తరుగు తీస్తూ రైతులకు నష్టం కల్గిస్తున్నారని వాపోయారు. అధికారులు పర్యవేక్షించి రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో వెంకటప్ప తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన 'కంటి వెలుగు'



మాగనూర్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు రెండవ దశ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని నేరడగందొడ్డిలో శిబిరాన్ని సర్పంచ్ తారమ్మ, జెడ్పీటీసీ వెంకటయ్య ప్రారంభించారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయుడు రమేష్, ఉపసర్పంచ్ లలిత, పంచాయతీ కార్యదర్శి లింగప్ప, వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఏం సాధించారని ఈ ఉత్సవాలు?

నారాయణపేట టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లలో ఏమి ఉద్ధరించిందని ప్రజలు ఉత్సవాలు జరుపుకోవాలని జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ సోమవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన ఒక్క హామీ అయిన నెరవేర్చనందుకు ఉత్సవాలు జరుపుకోవాలా అని ప్రశ్నించారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత బంధు ఎక్కడ పోయిందన్నారు. పేదలకు డబుల్ బెడ్ ఇళ్లు కట్టించకుండా వదిలివేయడం ఏమిటన్నారు. రైతు రుణమాఫీ చేపట్టకుండా, కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండా ఉన్నందుకు ఉత్సవాలు జరుపుకోవాల్సిన అవసరం ఏమిటి ఆరోపించారు. జిల్లాను సస్యశ్యామలం చేసే 69 జీఓను తొక్కినెట్టి రైతులు వలస పోయేలా చేసినందుకు జిల్లా ప్రజలు ఉత్సవాలు జరుపుకోవాలని మండిపడ్డారు. ప్రజాధనంతో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు అని చెబుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారని విమర్శించారు.

పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

మద్దూరు: పండుగ సాయన్న విగ్రహానికి సోమవారం ముదిరాజ్‌లు మద్దూరులోని సినిమా టాకీస్ చౌరస్తాలో భూమిపూజ నిర్వహించారు. సాయన్నను స్మరించుకోవడం అందరి బాధ్యత అన్నారు. నెల రోజుల్లో విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని నిర్వాహకులు తెలిపారు. కాగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి విగ్రహ ఏర్పాటుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఏరువాక ఉత్సవాలు



రెట్లపట్టు పోటీల్లో పాల్గొన్న ప్రజలు

నారాయణపేట టౌన్: జిల్లా కేంద్రంలోని పరిమాళపురంలో రైతులు, కూలీలు ఏరువాక ఉత్సవాలను ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం ఉదయం ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద, అన్నప్రసాదం వితరణ చేశారు. ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో రెట్లపట్టు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను తిలకించేందుకు వందలాది మంది ప్రజలు హాజరైయ్యారు. పోటీల్లో గెలుపుపొందిన వారికి నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు.

గుల్బర్గా ఉర్సుకు తరలిన భక్తులు

అమరచింత: ఎంతో పవిత్రమైన సయ్యద్ షా ఖాజాబందేనవాజ్ దర్గా షరీఫ్ ఉర్సులో పాల్గొనేందుకు అమరచింత మండలం నుంచి భక్తులు ప్రత్యేక వాహనాల్లో సోమవారం గుల్బర్గా తరలివెళ్లారు. కర్ణాటక రాష్ట్రంలోని గుల్బార్గాలో వెలసిన ఖాజా బందేనవాజ్ ఉర్సు సందర్భంగా ప్రతి ఏడాది ఈప్రాంతం నుంచి భక్తులు తరలివెళ్లి తమ మొక్కులు చెల్లించుకోవడం ఆనాదిగా వస్తున్న ఆచారం. సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఉర్సులో గంధం, మంగళవారం తాజేచిరాక్, బుధవారం ఖత్మేఖురాన్ కార్యక్రమాలతో ఉర్సు ముగుస్తుందని భక్తులు తెలిపారు.